Members holding shares in physical mode and who have not updated their e-mail address with the Company are requested to update their e-mail addresses by writing to the Company at ig@aurobindo.com along with signed request letter in Form ISR-1 mentioning the name, e-mail address and address of the member, self-attested copy of the PAN card and self-attested copy of any document (e.g., Driving License, Election Identity card, Passport) in support of the address of the Member. Members holding shares in dematerialized mode are requested to register / update their e-mail addresses with the relevant Depository Participant(s). In case of any queries / difficulties in registering the e-mail address, Members may write to ig@aurobindo.com. Detailed FAQs can be found on the link: https://ris.kfintech.com/faq.html.

The Board of Directors of the Company has appointed RPR & Associates, Company Secretaries represented by Mr. Y. Ravi Prasada Reddy, a Practicing Company Secretary, (Membership No. FCS 5783 and Certificate of Practice No. 5360), to act as the Scrutinizer for conducting the Postal Ballot, through remote e-voting process, in a fair and transparent manner.

The results of voting will be announced on or before December 24, 2026. These results will also be displayed along with the Scrutinizer's Report on the notice board of the Company at its Registered Office and its Corporate Office. The results will also be posted on the website of the Company at www.aurobindo.com, website of Stock Exchanges i.e., BSE Limited and the National Stock Exchange of India Limited at www.bseindia.com and www.nseindia.com respectively and on the website of KFintech at https://evoting.kfintech.com.

In case of any query relating to e-voting, Members may refer 'Help and Frequently Asked Questions' ("FAQs") section available on KFintech's website https://evoting.kfintech.com. For any grievances related to remote e-voting, please contact Ms. C. Shobha Anand, Vice President, KFin Technologies Limited, Unit: Aurobindo Pharma Limited, Selenium Building, Tower B, Plot No.31 & 32, Gachibowli, Financial District, Nanakramguda, Hyderabad – 500 032, Telangana, India, Phone No.: Toll Free No. 1-800-309-4001, email: evoting@kfintech.com.

Members are requested to carefully read all the notes set out in the Postal Ballot Notice and in particular, manner of casting vote.

By order of Board of Directors
For AUROBINDO PHARMA LIMITED
Sd/-
B. Adi Reddy
Company Secretary
M. No.: ACS 13709

Place : Hyderabad
Date : November 18, 2026

కుదరదు

- కల్వకుర్తి బైపాస్ అలైన్‌మెంటుపై మార్పునకు హైకోర్టు నిరాకరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కల్వకుర్తి బైపాస్ రోడ్డు నిర్మాణానికి ఖరారు చేసిన అలైన్‌మెంట్‌లో జోక్యం చేసుకోలేమని హైకోర్టు స్పష్టం చేసింది. జాతీయ రహదారుల నిర్మాణంలో సాంకేతిక నిపుణులు నిర్ణయించిన అలైన్‌మెంట్‌ను మార్చే అధికారం న్యాయస్థానాలకు పరిమితంగా ఉంటుందని పేర్కొంది. చట్ట ఉల్లంఘన, దురుద్దేశపూర్వక చర్యలకు ఆధారాలుంటేనే జోక్యం చేసుకుంటామని తెలిపింది. నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం కొట్ర గ్రామంలో భూసేకరణను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సింగిల్ జడ్జి కొట్టివేయడాన్ని సవాలు చేస్తూ దాఖలైన అప్పీళ్లను తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం కొట్టివేసింది. మూడు అలైన్‌మెంట్‌లను పరిశీలించిన తర్వాతే అనువైన మార్గాన్ని ఎంపిక చేసినట్టు ప్రభుత్వం వివరించింది.

తాగునీటిసంరక్షణపై అవగాహనకల్పించాలి

- డీఈవోలకు పాఠశాల విద్యాశాఖ ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని విద్యార్థులకు తాగునీటి సంరక్షణపై అవగాహన కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లాల విద్యాధికారులను పాఠశాల విద్యాశాఖ ఆదేశించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు డాక్టర్ ఇ.నవీన్ నికోలస్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో అన్ని రకాల యాజమాన్యాల పరిధిలోని పాఠశాలల్లో ఉదయం అసెంబ్లీ సమావేశం సమయంలో ఎల్ నినో పరిస్థితులు - వర్షాపాతం ప్రభావం, తాగునీటి సంరక్షణ ఆవశ్యకత, ముఖ్యంగా వేసవికాలానికి సిద్ధపాటుపై అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.

FORM NO. INC-26
[Pursuant to Rule 30 of Companies (Incorporation) Rules 2014]
Advertisement to be published in Newspaper for the change in Registered Office of the Company from one state to another
Before the Central Government
Southeastern Region Bench, Hyderabad
In the matter of sub-section 4 of section 13 of the Companies Act 2013 and clause (a) of sub-section (5) of Rule 30 of the Companies (Incorporation) Rules 2014
AND
In the matter of M/s ADHRIT CAPITAL PRIVATE LIMITED having its Registered Office at Flat. No B803, Aparna Luxor Park, Masjidbanda, Kondapur, K.V.Rangareddy – 500 084

Notice is hereby given to General Public that the Company proposes to make the application to the Central Government under Section 13 of the Companies Act 2013, seeking confirmation of alteration of Memorandum of Companies of the Company in term of Special Resolution passed at Extra ordinary General Meeting held on FRIDAY, 3oth DAY OF OCTOBER 2026 to enable the Company to change its Registered Office from "State of Telangana" to "State of New Delhi".

Any person whose interest is likely to be affected by the proposed change, may deliver either on MCA portal (www.mca.gov.in) by filling investor complaint form or cause to be deliver or send by registered post of his/her objections supported by an affidavit stating the nature of his/her interest and ground of opposition to the Regional Director at the Address 4th Floor, Corporate Bhavan, Bandlaguda, Nagole, Tattiannaram Village, Hayathnagar Mandal, Ranga Reddy District, Hyderabad – 500 068, Telangana, within 14 Days of date of publication of this notice with a copy to the applicant company at its registered office at the address mentioned below:

ADDRESS OF REGISTERED OFFICE: Flat. No B803, Aparna Luxor Park, Masjidbanda, Kondapur, K.V.Rangareddy – 500 084

For and on behalf of
Adhrit Capital Private Limited
(Rohan Aggarwal)
Director, DIN: 09582928

నవంబర్ 26న చేయూత నూతన పెన్షన్లు, ఇందిరమ్మ చీరల పంపిణీ

- మంత్రి సీతక్క

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన సామాజిక న్యాయం, సమానత్వం, గౌరవప్రదమైన జీవనం అనే స్ఫూర్తికి అనుగుణంగా ప్రజా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క తెలిపారు. రాజ్యాంగ దినోత్సవమైన నవంబర్ 26న రాష్ట్రవ్యాప్తంగా 4,63,857 మందికి కొత్తగా చేయూత పింఛన్ దారుల ఖాతాల్లో పింఛన్ మొత్తాన్ని జమ చేయనున్నట్టు తెలిపారు. అదే రోజు కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్టు ఆమె ఒక ప్రకటనలో వెల్లడించారు.

WIZZMONI FINANCIAL SERVICES LIMITED
(Formerly Unimoni Financial Services Ltd)
RO: N.G. 12 & 13 Ground Floor, North Block, Manipal Centre, Dickenson Road, Bangalore - 560 042. CIN No.U85110KA1995PLC018175

బహిరంగ ప్రకటన

తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం **WIZZMONI FINANCIAL SERVICES LIMITED (formerly Unimoni Financial Services Ltd)** ద్వారా **25.11.2026** ఉదయం **10:00** గంటలకు దిగువ ఇవ్వబడిన సంబంధితకేంద్రాలలో నిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేస్తున్నాం. వేలం వేయబోయే బంగారు ఆభరణాలు బకాయిలు చెల్లించడంలో విఫలమైనమావివిధ కస్టమర్ల రుణఖాతాలకు చెందినవి,. ఈ రుణగ్రహీతలకు మా వేలం నోటీసులు సక్రమంగా జారీ చేయబడ్డాయి, మా వివిధ కస్టమర్లు గడువు ముగిసిన ఋణం తిరిగి చెల్లించనందున వేలం వేయడం జరుగుతుంది,ఈక్రింద వేలం వేయబడే బంగారు ఆభరణాలు బ్రాంచ్ పేరుతో పేర్కొన్నాం.

Auction Centre Address & Loan Nos: SURYAPET (SPT - H No : 1-2-270/14, Mahatma Gandhi Road, Suryapet, Suryapet -508213. Contact no : 7093055519) 2224262, 2281198, 2283445, 2287029, 2292194, 2295320, 2297211, 2297698, 2299791, 2307474, 2307512, 2338363, 2348035, 2349239, 2351312, 2353764, 2355295, 2357393, 2360793, 2362191, 2363560, 2363840, 2364189, 2364630, 2364680, 2376756, 2379010, 2382604, 2393104, 2406080, 2407504, 2409735, 2412066, 2415730, 2417324, 2417382, 2418144, 2423903, 2440984, 2445015, 2445062.

(Reserves the right to alter the number of accounts to be auctioned &/ postpone / cancel the auction without any prior notice.)

మరో 7 జిల్లాలకు 'తొలిముద్ద'

- నేటి నుంచి అదనంగా 43,657 మంది చిన్నారులకు అల్పాహారం
- ఇప్పటికే 7 జిల్లాల్లో 91,796 మంది చిన్నారులకు ప్రతిరోజూ బ్రేక్‌ఫాస్ట్
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే మిగిలిన 19 జిల్లాల్లోనూ అమలు

ఇందిరమ్మ జయంతి సందర్భంగా బ్రేక్‌ఫాస్ట్ పథకం విస్తరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

చిన్నారుల్లో ఆకలిని దూరం చేసి, వారికి పౌష్టికాహారాన్ని అందించడంతో పాటు ప్రీ-స్కూల్ విద్యలో అభ్యాస సామర్థ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'తొలిముద్ద' అల్పాహార పథకాన్ని మరో ఏడు జిల్లాలకు విస్తరించనుంది. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నవంబర్ 19న ఈ పథకాన్ని అదనంగా ఏడు జిల్లాల్లో ప్రారంభించనున్నారు. భూపాలపల్లి, జనగాం, వనపర్తి, రాజన్న సిరిసిల్ల, హన్మకొండ, పెద్దపల్లి, వరంగల్ జిల్లాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో 3 నుంచి 6 సంవత్సరాల వయస్సు గల 43,657 మంది చిన్నారులకు ఈ పథకం ద్వారా ప్రతిరోజూ అల్పాహారం అందించనున్నారు. ఇప్పటికే ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, కుమురం భీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, ములుగు, నాగర్‌కర్నూల్, వికారాబాద్ జిల్లాల్లో ఈ పథకం అమలవుతున్న సంగతి తెలిసిందే. ఈ ఏడు జిల్లాల్లోని 8,694 అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రతిరోజూ 91,796 మంది చిన్నారులకు ఉదయం అల్పాహారం అందిస్తున్నారు. తాజాగా మరో ఏడు జిల్లాలకు విస్తరించడంతో ఈ పథకం ద్వారా లబ్ధి పొందే చిన్నారుల సంఖ్య మరింత పెరగనుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే మిగిలిన 19 జిల్లాల్లోనూ 'తొలిముద్ద' పథకాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు తెలిపారు.





చిన్నారుల ఆరోగ్యం.. అభ్యాస సామర్థ్యమే ప్రాధాన్యం

తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా ఆరోగ్యవంతమైన, పోషకాహారంతో కూడిన సమాజ నిర్మాణమే లక్ష్యంగా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4.5 లక్షల మంది 3 నుంచి 6 సంవత్సరాల వయస్సు గల చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రాలకు హాజరవుతున్నారు. వీరిలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన అనేక మంది చిన్నారులు ఉదయం అల్పాహారం తీసుకోకుండానే కేంద్రాలకు వస్తున్నట్టు గుర్తించారు. దీనివల్ల వారి శక్తి సామర్థ్యాలు, ఏకాగ్రత, ప్రీ-స్కూల్ విద్యలో పాల్గొనే ఆసక్తిపై ప్రభావం పడే అవకాశం ఉంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్‌ఐఎన్), యునిసెఫ్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ (ఐఐఎంఆర్) తదితర సంస్థల నిపుణులతో ప్రభుత్వం సాంకేతిక నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ సిఫారసుల మేరకు తెలంగాణ ఫుడ్స్ ద్వారా ఉప్మా మిక్స్, ఖిచిడీ మిక్స్ అనే రెండు రకాల ఇన్‌స్టంట్ బ్రేక్‌ఫాస్ట్ మిశ్రమాలను రూపొందించారు. ఈ ఏడాది మార్చిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ 'తొలిముద్ద' పథకాన్ని ప్రారంభించారు.

ప్రతి చిన్నారికి పోషకాలతో కూడిన అల్పాహారం

ప్రస్తుతం ఏడు జిల్లాల్లో ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి 9.30 గంటల మధ్య చిన్నారులకు అల్పాహారం అందిస్తున్నారు. ఒక్కో చిన్నారికి రోజుకు 116.25 కిలో కేలరీల శక్తితో పాటు 3.9 గ్రాముల ప్రోటీన్ అందుతోంది. వీటితో పాటు సోడియం, కాల్షియం, ఐరన్, విటమిన్ ఎ, బి1, బి2, బి12, సి, ఫోలిక్ యాసిడ్, నియాసిన్, జింక్ వంటి అవసరమైన సూక్ష్మ పోషకాలు కూడా లభిస్తున్నాయి.

ఇందిరమ్మ స్ఫూర్తితో చిన్నారుల సంక్షేమానికి మరో ముందడుగు : మంత్రి సీతక్క

ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మరో ఏడు జిల్లాల్లో 'తొలిముద్ద' పథకాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. అంగన్‌వాడీ సేవలను ప్రారంభించిన ఇందిరాగాంధీ జయంతి రోజునే ఈ కార్యక్రమాన్ని మరిన్ని జిల్లాలకు విస్తరించడం ప్రత్యేకతను సంతరించుకుందని పేర్కొన్నారు. "చిన్నారుల్లో ఆకలి ఉండకూడదన్నదే ఈ పథకం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం. ఆకలితో ఉంటే పిల్లల్లో ఏకాగ్రత తగ్గుతుంది. చదువుపై ఆసక్తి, విషయాలను గ్రహించే శక్తి కూడా ప్రభావితమవుతాయి. చిన్నారుల్లో అభ్యాస సామర్థ్యం పెరగాలంటే వారికి సరైన వయస్సులో సరైన పోషకాహారం అందాలి. అందుకే అంగన్‌వాడీ కేంద్రాల్లో అల్పాహారం అందించే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. దేశంలో మరెక్కడా లేని విధంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉదయం అల్పాహారం అందించే కార్యక్రమాన్ని తెలంగాణలో అమలు చేస్తున్నాం. ఇప్పటికే ఏడు జిల్లాల్లో విజయవంతంగా కొనసాగుతున్న ఈ పథకాన్ని ఇందిరమ్మ జయంతి సందర్భంగా మరో ఏడు జిల్లాలకు విస్తరిస్తున్నాం. ఈ ఆర్థిక సంవత్సరంలోనే మిగిలిన 19 జిల్లాల్లోనూ అమలు చేస్తాం. ప్రతి చిన్నారికి పౌష్టికాహారం అందించి ఆరోగ్యవంతమైన తరాన్ని తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం" అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

స్మార్ట్ రోడ్ల నిర్మాణమే 'ఐఆర్‌సీ' లక్ష్యం

- కనెక్టివిటీ బాగుంటేనే పెట్టుబడులొస్తాయి
- రాష్ట్ర ప్రాజెక్టులకు వెంటనే అనుమతులివ్వాలని గడ్కరీని కోరతాం : రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



ప్రమాద రహిత స్మార్ట్ రోడ్ల నిర్మాణమే ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ 85వ వార్షిక సదస్సు లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నేటి నుంచి 22 వరకు నాలుగు రోజుల పాటు హైదరాబాద్, హైటెక్స్ వేదికగా జరగనున్న 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సమావేశాల లక్ష్యాలు, చర్చించే అంశాలను బుధవారం ఆయన మీడియాకు వివరించారు. ఉదయం 11 :30 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సమావేశాలను ప్రారంభిస్తారని తెలిపారు. 400 ఎగ్జిబిషన్ స్టాళ్లు, 19 టెక్నికల్ సెషన్ల ద్వారా కొత్త టెక్నాలజీ, యంత్రాలు, నిర్మాణ పద్ధతులను తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. సదస్సులో వివిధ రాష్ట్రాల నుంచి రోడ్లు, హైవేల రంగానికి చెందిన నిపుణులు, ఇంజినీర్లు, అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు 3,500 మంది పాల్గొంటారని తెలిపారు. స్వాతంత్రానికి పూర్వం నిజాం కాలంలో 1938 లో 4వ ఐఆర్‌సీ సదస్సుకు మొదటిసారిగా హైదరాబాద్ వేదికైందని అన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు 7వ సారి నిర్వహించడం తెలంగాణకు గర్వ కారణమన్నారు. పర్యావరణానికి అనుకూలమైన రోడ్ల నిర్మాణం, వాతావరణ మార్పులను తట్టుకునేలా మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, ఆధునిక రవాణా వ్యవస్థలు వంటి ముఖ్యమైన అంశాలపై సదస్సు చర్చించనుందని వివరించారు. ప్రమాదాల నివారణ అత్యంత ప్రాధాన్యమైన అంశమని పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరికీ సురక్షితంగా నడిచే హక్కు ఉందని స్పష్టం చేశారు. తెలంగాణలో రోడ్ల వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రీజినల్ రింగ్ రోడ్, హైదరాబాద్–విజయవాడ హైవే విస్తరణ, హైదరాబాద్ ఎలివేటెడ్ కారిడార్ వంటి కీలక ప్రాజెక్టులపై దృష్టి పెట్టామన్నారు. తెలంగాణలోని రహదారుల అనుమతులు వెంటనే మంజూరు చేయాలని సదస్సు వేదికగా గడ్కరీని కోరతామని వెంకటరెడ్డి పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన రహదారులు పూర్తయితే హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు పారిశ్రామిక రంగం వేగంగా విస్తరిస్తుందన్నారు. మెరుగైన కనెక్టివిటీ ఉంటేనే పెట్టుబడులు పెరిగి నూతన పరిశ్రమలు ఏర్పాటు అయ్యి ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు.

ఫెర్టిలిటీ కేంద్రంలోనే చికిత్స కొనసాగించాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఓయాసిస్ ఫెర్టిలిటీ కేంద్రాల్లో కృత్రిమ గర్భధారణ చికిత్సలను కొనసాగించాలని హైకోర్టు ఆదేశించింది. చికిత్స పొందుతున్న 51 మందిని ప్రభుత్వ ఐవీఎఫ్ కేంద్రాలకు తరలించి వైద్య సేవలు అందించాలని, ఇందుకోసం ప్రభుత్వ వైద్యులతో కమిటీ ఏర్పాటు చేయాలని సూచించింది. కేంద్రాల్లో నిల్వ ఉన్న అండాల భద్రతకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. అండాల అక్రమ సేకరణ కేసుల దర్యాప్తును కొనసాగించేందుకు పోలీసులకు అనుమతించింది. సద్గురు హెల్త్‌కేర్ సర్వీసెస్ దాఖలు చేసిన పిటిషన్‌పై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చింది. విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. ఇదే వ్యవహారంలో డాక్టర్ గేదెల దుర్గారావుపై వివిధ పోలీస్‌స్టేషన్లలో నమోదైన కేసులను ఒకే కేసుగా దర్యాప్తు చేయాలన్న అభ్యర్థనపై వివరణ ఇవ్వాలని పోలీసులను ఆదేశించిన హైకోర్టు విచారణను ఈ నెల 23కు వాయిదా వేసింది.

హైకోర్టులో వైద్య శిబిరం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ హైకోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది కోసం మూడు రోజుల మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో 100కుపైగా రకాల వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు అందుబాటులో ఉంచారు. వివిధ వైద్య విభాగాల నిపుణులు పరీక్షలు నిర్వహించి వైద్య సలహాలు అందిస్తున్నారు.

యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు అరోబిందో ఫార్మా ఫౌండేషన్ రూ.కోటి విరాళం

పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి



మంచిరేవులలోని యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ మౌలిక వసతుల అభివృద్ధికి అరోబిందో ఫార్మా ఫౌండేషన్ రూ.కోటి విరాళం చెక్కును బుధవారం డీజీపీ సి.వి.ఆనంద్‌కు అందజేసింది. అరోబిందో ఫార్మా లిమిటెడ్ వైస్ చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్, అరోబిందో ఫార్మా ఫౌండేషన్ డైరెక్టర్ కె. నిత్యానంద రెడ్డి తరఫున ఫౌండేషన్ సీఎస్‌ఆర్ హెడ్ ఎస్.సదానంద రెడ్డి, అరోబిందో ఫార్మా లిమిటెడ్ కార్పొరేట్ వ్యవహారాల ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఐ.ఎస్.ఆర్. రావు ఈ చెక్కును డీజీపీకి అందించారు. ఈ విరాళం అందించడంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ మహేశ్ భగవత్, సంగారెడ్డి ఎస్పీ పరితోష్ పంకజ్ ప్రత్యేక చొరవ చూపారు. ఫౌండేషన్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ, విరాళం అందేలా కృషి చేశారు. పాఠశాలలో మెరుగైన విద్యా సదుపాయాల కల్పన, మౌలిక వసతుల బలోపేతం, విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు సమగ్ర అభివృద్ధికి అవసరమైన అవకాశాలను కల్పించేందుకు ఈ ఆర్థిక సాయం దోహదపడనుంది. ఈ కార్యక్రమంలో డీజీపీ సి. వి. ఆనంద్, మహిళా భద్రతా విభాగం డీజీ సౌమ్య మిశ్రా, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ మహేశ్ భగవత్, ఏడీజీ (శాంతిభద్రతలు) అకున్ సబర్వాల్ తోపాటు పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

AUROBINDO PHARMA LIMITED
(CIN - L24239TG1986PLC015190)
Regd. Office: Plot No.2, Maithrivihar, Ameerpet, Hyderabad – 500 038, Telangana, India
Tel No.: +91 40 2373 6370, **Fax No.**: +91 40 2374 1080
Corp. Office: Galaxy, Floors 22-24, Plot No.1, Survey No. 83/1, Hyderabad Knowledge City, Raidurg Panmaktha, Hyderabad – 500 032, Telangana, India, **Tel No.**: +91 40 66725000 / 66721200, **Fax No.**: +91 40 67074044
E-mail: info@aurobindo.com; **Website**: www.aurobindo.com

సభ్యులకు ప్రకటన- పోస్టల్ బ్యాలెట్

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా అరోబిందో ఫార్మా లిమిటెడ్ ("కంపెనీ") సభ్యులకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమిటంటే, కంపెనీల చట్టం,2013 ("చట్టం") లోని సెక్షన్లు 108, 110 మరియు ఇతర వర్తించే నిబంధనలు; కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 ("రూల్స్")లోని రూల్స్ 20 మరియు 22, వీటిలో కాలక్రమేణా వచ్చే చట్టపరమైన సవరణలు లేదా మార్పులు కూడా కలిసి ఉంటాయి; కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ("ఎంసిఏ") జారీచేసిన జనరల్ సర్క్యులర్లు తేది.ఏప్రిల్ 8,2020 నాటి 14/2020, తేది.ఏప్రిల్ 13, 2020 నాటి 17/2020 మరియు తదుపరి సర్క్యులర్లు, వీటిలో భాగంగా తేది.సెప్టెంబర్ 22, 2025 నాటి సర్క్యులర్ నెం. 03/2025 కూడా (వీటిని ఇకపై "ఎంసిఏ సర్క్యులర్లు" అని పిలుస్తారు); ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా జారీ చేసిన జనరల్ మీటింగ్‌లపై సెక్రటేరియల్ స్టాండర్డ్ ("ఎస్ఎస్-2"); సెక్యూరిటీస్ అండ్‌ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 ("లిస్టింగ్ రెగ్యులేషన్స్"); మరియు ఇతర వర్తించే చట్టాలు, నియమాలు మరియు నిబంధనల (ప్రస్తుతం అమలులో ఉన్న సవరణలతో సహా) ప్రకారం, నవంబర్ 4, 2026 నాటి పోస్టల్ బ్యాలెట్ నోటీసులో పేర్కొన్న 'ప్రత్యేక వ్యాపారాల' అంశాలపై సభ్యుల ఆమోదాన్ని కోరడమైనది. ఈ ఆమోద ప్రక్రియ కేవలం 'రిమోట్ ఇ-ఓటింగ్' పద్ధతి ద్వారా మాత్రమే నిర్వహించబడుతుంది.

ఎంసిఏ సర్క్యులర్ల ప్రకారం కటాఫ్ తేది నవంబర్ 13, 2026 నాటికి సభ్యుల రిజిస్టర్‌లో లేదా బెనిఫిషియల్ ఓనర్స్ జాబితాలో పేర్లు ఉండి, కంపెనీ యొక్క రిజిస్ట్రార్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ అయిన 'కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ ("కెఫిన్‌టెక్") వద్ద లేదా డిపాజిటరీ పార్టిసిపెంట్ల వద్ద తమ ఈమెయిల్ అడ్రస్‌లను నమోదు చేసుకున్న సభ్యులకు, నవంబర్4, 2026 నాటి పోస్టల్ బ్యాలెట్ నోటీసును నవంబర్ 18, 2026న ఎలక్ట్రానిక్ రూపంలో పంపడం జరిగింది.

పోస్టల్ బ్యాలెట్ నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.aurobindo.com నందు, స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్ అనగా బిఎస్ఇ లిమిటెడ్ మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్‌ఇండియా లిమిటెడ్: www.bseindia.com మరియు www.nseindia.com పై మరియు కెఫిన్‌టెక్ వెబ్‌సైట్: https://evoting.kfintech.com పై కూడా లభించును.

సెబీ లిస్టింగ్ రెగ్యులేషన్స్‌లోని రెగ్యులేషన్ 44 మరియు రూల్స్‌తో చదవగల చట్టంలోనిసెక్షన్ 108 మరియు110 నియమాలను అనుసరించి కెఫిన్‌టెక్‌చే కల్పించిన ఇ-ఓటింగ్ ప్లాట్‌ఫామ్‌పై రిమోట్ ఇఓటింగ్ ద్వారా ఎలక్ట్రానికల్లీ వారి ఓటును వినియోగించుసదుపాయం కంపెనీ దీని సభ్యులకు కల్పిస్తున్నది. రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓట్లను వినియోగించు వివరణాత్మక విధానం పోస్టల్ బ్యాలెట్ నోటీసులో కల్పించబడినది.

కటాఫ్ తేది అనగా 13 నవంబర్, 2026 నాటికి సభ్యుల రిజిస్టర్/ బెనిఫిషియల్ ఓనర్స్ లిస్ట్‌లో పేరు కన్పిస్తున్న సభ్యులు మాత్రమే రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ నోటీసులో పేర్కొన్న తీర్మానాలపై ఓటును పొందుటకు అర్హులు. అదే తేది నాటికి సభ్యుల పేరున నమోదుచేసిన చెల్లించిన ఈక్విటీ వాటాలపై ఓటింగ్ హక్కులు లెక్కించబడును. సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా మాత్రమే వారి సమ్మతి లేదా అసమ్మతిని తెలియజేయాలి. కటాఫ్ తేది నాటికి సభ్యుల కాని వ్యక్తికి సమాచారం నిమిత్తం మాత్రమే ఈ పోస్టల్ బ్యాలెట్ నోటీసును పరిగణించాలి.

రిమోట్ ఇ-ఓటింగ్ కాలవ్యవధి వివరాలు దిగువ ఇవ్వబడినవి:

కటాఫ్ తేది	శుక్రవారం, 13 నవంబర్, 2026
ఇ-ఓటింగ్ ప్రారంభం	**సోమవారం, 23 నవంబర్, 2026 ఉ.9.00గం.లు (ఐఎస్టీకి)**
ఇ-ఓటింగ్ ముగింపు	**మంగళవారం, 22 డిసెంబర్, 2026 సా.5.00గం.లు (ఐఎస్టీకి)**

రిమోట్ ఇ-ఓటింగ్ మోడ్యూల్ 22 డిసెంబర్, 2026న సా.5.00గం.లు ఐఎస్టీకి తరువాత డిసబుల్ కేయబడును మరియు ఆ తరువాత రిమోట్ ఇ-ఓటింగ్‌కు అనుమతి ఉండదు.

ఒక్కసారి తీర్మానంపై ఓటువేస్తే ఆ తరువాత మార్చుటకు వీలుండదు మరియు మళ్లీ ఓటింగ్‌కు సభ్యులకు అనుమతి లేదు.

భౌతిక విధానంలో వాటాలను కలిగియున్న మరియు వారి ఇమెయిల్ ఐడిలను కంపెనీతో అప్‌డేట్ చేయని సభ్యులను కోరడమేమనగా సభ్యుల చిరునామాకు మద్దతుగా పాన్‌కార్డు సెల్ఫ్-అటెస్టెడ్ కాపీ మరియు ఏదేని పత్రం (అనగా డ్రైవింగ్ లైసెన్స్, ఎన్నికల గుర్తింపు కార్డు, పాస్ పోర్ట్) సెల్ఫ్ అటెస్టెడ్ కాపీ, సభ్యుల చిరునామా, ఇమెయిల్ అడ్రస్ మరియు పేరును పేర్కొంటూ ఫారం ఐఎస్ఆర్-1లో సంతకంచేసిన అభ్యర్థన లేఖతో కంపెని ig@aurobindo.com వద్ద వ్రాతపూర్వకంగా వారి ఇమెయిల్ అడ్రస్‌ను అప్‌డేట్ చేసుకోవాలి. డిమేటీరియలైజ్డ్ రూపంలో వాటాలను కలిగియున్న సభ్యులను కోరడమేమనగా సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో వారి మెయిల్ ఐడిలను రిజిస్టర్/ అప్‌డేట్ చేసుకోవాలి. ఇ-మెయిల్ అడ్రస్‌ల ఏదేని ప్రశ్నలు/ సమస్యల విషయంలో సభ్యులకు ig@aurobindo.com కు వ్రాతపూర్వకంగా తెలియజేయాలి. విరణాత్మక ఎఫ్ఏక్యూస్‌లను లింక్: https://ris.kfintech.com/faq.html లో చూడవచ్చును.

న్యాయమైన మరియు పారదర్శక విధానంలో రిమోట్ ఇ-ఓటింగ్ ప్రకియ ద్వారా పోస్టల్ బ్యాలెట్ నిర్వహించుటకు స్క్రూటినైజర్‌గా ఆర్‌పిఆర్ & అసోసియేట్స్, కంపెనీ సెక్రటరీస్ దీని ప్రతినిధి శ్రీ.వై.రవి ప్రసాద రెడ్డి, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీ (మెంబర్‌షిప్ నెం.ఎఫ్‌సిఎస్ 5783 మరియు సర్టిఫికేట్ ఆఫ్ ప్రాక్టీస్ నెం.5360) వారు నియమించబడ్డారు.

రిమోట్ ఇ-ఓటింగ్ ఫలితాలు 24 డిసెంబర్, 2026న లేదా ముందుగా ప్రకటించబడును. ఈ ఫలితాలు కంపెనీ దీని రిజిస్టర్డు ఆఫీసు & కార్పొరేట్ ఆఫీసు వద్ద నోటీసు బోర్డులో స్క్రూటినైజర్ రిపోర్టుతో సహా కూడాను డిస్‌ప్లే చేయబడును. ఈ ఫలితాలు కంపెనీ వెబ్‌సైట్: www.aurobindo.com పై, స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్స్ అనగా బిఎస్ఇ లిమిటెడ్ మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్: www.bseindia.com మరియు www.nseindia.com పై మరియు కెఫిన్‌టెక్ యొక్క వెబ్‌సైట్: https://evoting.kfintech.com పై కూడాను పోస్ట్ చేయబడును.

ఇ-ఓటింగ్‌కు సంబంధించి ఏదేని ప్రశ్నల విషయంలో సభ్యులు కెఫిన్‌టెక్ యొక్క వెబ్‌సైట్:https://evoting.kfintech.com పై లభించు 'హెల్ప్ మరియు తరచుగా అడిగిన ప్రశ్నలు' ("ఎఫ్ఏక్యూస్")ను రిఫర్ చేసుకోవచ్చు. రిమోట్ ఇ-ఓటింగ్‌కు సంబంధించిన ఏదేని సాధకబాధకల విషయంలో, దయచేసి సంప్రదించండి: మిస్ సి.శోభ ఆనంద్, వైస్ ప్రెసిడెంట్, కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్, యూనిట్: అరబిందో ఫార్మా లిమిటెడ్, సెలెనియం టవర్ బి, ప్లాట్ నెం.31-32, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రాంగూడ, హైదరాబాద్-500032, తెలంగాణ, ఇండియా, ఫోన్ నెం.:టోల్ ఫ్రీ నెం.1-800-309-4001, ఇమెయిల్: evoting@kfintech.com

ఓటును వినియోగించు విధానం ప్రత్యేకంగా మరియు పోస్టల్ బ్యాలెట్ నోటీసులో ఇచ్చిన అన్ని ముఖ్యాంశాలను జాగ్రత్తగా చదివి అర్థం చేసుకోవాల్సిందిగా సభ్యులను అభ్యర్థిస్తున్నాము.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఉత్తర్వుల మేరకు
For AUROBINDO PHARMA LIMITED
సం/-
బి. ఆది రెడ్డి
కంపెనీ సెక్రటరీ
ఎం.నెం: ఏసిఎస్ 13709

ప్రదేశం: హైదరాబాద్
తేది: 18 నవంబర్, 2026

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032,
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం.క్యూ2, ఆరం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థాణె బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవి ముంబయి-400710.

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ఏదైతే, దిగువ సంతకందారైన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో అమల్గామేట్ చేయబడినది, తరువాత తేది.13-11-2022 నాటి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడినది), ఇండియన్ కంపెనీస్ చట్టం, 1956 కింద కార్పొరేట్ బాడీగా మరియు కంపెనీగా రిజిస్టర్ చేయబడినది, నాన్-బ్యాంకింగ్ ఆర్థిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నది, దీని రిజిస్టర్డ్ ఆఫీసు: శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు దాని అడ్మిని స్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం.క్యూ2, ఆరంక్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థాణె బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవి ముంబయి-400710 వద్ద కలిగియుండి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (రూల్స్) యొక్క రూల్-3 తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ పేర్కొన్న వివరాలతో రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయుచున్నారు. దిగువ పట్టికలో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిందిగా సదరు డిమాండ్ నోటీసులలో తెలుపబడినది. రుణగ్రహీతలు బకాయి మొత్తాలను తిరిగిచెల్లించడంలో విఫలమైనందున ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, దిగువ పేర్కొన్న సంతకందారు పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సంబంధిత చట్టంలోని రూల్ 8తో చదవదగిన ప్రకారం అతడు/ ఆమెకు సంక్రమించిన అధికారాలకు అనుగుణంగా దిగువ పేర్కొన్న ఆస్తిని **18 నవంబర్, 2026**న లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి తీసుకున్నారు.

రుణగ్రహీత పేరు& చిరునామా

1) గుంరాతి రాములు, తండ్రి గుంరాతి సాయన్న, వయస్సు:50 సం॥లు, వృత్తి:గ్రామర్ స్కూల్ బిజినెస్, నివాసం: ఇంటి నెం: 8-2-269/19/222/1, ఇందిరా నగర్, రోడ్ నెం.25, బంజారాహిల్స్, హైదరాబాద్ జిల్లా, పిన్: 500034.**2) గౌనికొండ రవి తండ్రి జి. బాలయ్య**, వయస్సు:32 సం॥లు, వృత్తి:ప్రైవేట్ ఉద్యోగి, నివాసం: ఇంటి నెం: 8-2-269/19/222/1, ఇందిరా నగర్, రోడ్ నెం.25, బంజారాహిల్స్, హైదరాబాద్ జిల్లా, పిన్: 500034. **3) వొర్స యాదగిరి, తండ్రి వి. నారయ్య**, వయస్సు:43సం॥లు, వృత్తి:ప్రభుత్వ ఉద్యోగి(టిఎస్‌ఆర్‌టిసి డ్రైవర్), నివాసం: ఇంటి నెం: 2-1-జె/291, జన్మభూమి కాలనీ, యెల్లమ్మబండ, కూకట్‌పల్లి, హైదరాబాద్ జిల్లా, పిన్: 500072. (రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారు/చట్టబద్ధ వారసులు)

డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం బకాయిలు: రూ.24,48,448.00/- (రూపాయలు ఇరవై నాలుగు లక్షల నలభై ఎనిమిది వేల నాలుగు వందలు మరియు నలభై ఎనిమిది మాత్రమే)

ఆస్తి వివరణ

AMRPTTF1902280011- స్థిరాస్తి యొక్క వివరణ: ఓపెన్ ప్లాట్ నెం. 1045-ఎ, సర్వే నెం. 128/బి/1, మరియు 128/సి/6, మొత్తం 200 చ. గ. విస్తీర్ణం, ఇది ఇంద్రకరణ్ గ్రామం, కంది మండలం, సంగారెడ్డి జిల్లాలో కలదు. మరియు దీని సరిహద్దులు: **ఉత్తరం:** ప్లాట్ నెం. 1045, **దక్షిణం:** తేజస్ ఆస్తి, **తూర్పు:**33 అ. వెడల్పు రోడ్డు,**పడమర:**తేజస్ ఆస్తి.

ఇందుమూలంగా ప్రకటన ద్వారా సర్వజనులను హెచ్చరించడమేమనగా, ఎస్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి, ఇందు పై పేర్కొన్న స్థిరాస్తిని చట్టబద్ధంగా లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి తీసుకున్నారు మరియు రుణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి ఈ నోటీసు స్వీకరించిన తరువాత ఎస్ఎఫ్ఎల్ యొక్క ముందస్తు అనుమతి లేకుండా, ఈ ప్రకటనలో పేర్కొన్న పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా లావాదేవీలు జరుపుటకు బదలాయింపు చేయలేరని గమనించగలరు.

ప్రదేశం: కంది (మం). సంగారెడ్డి (జి)
తేది: 118-11-2026
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
వాడ్ ఆఫీసు: లెవల్-3, వాక్‌హార్డ్‌ట్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బంద్ర కుర్ల కాంప్లెక్స్, (బంద్ర ఈస్ట్), ముంబయి-400051;
Tel: 022 4241 0400, 022 4060 3100; Website: Http://Www.Shriramfinance.In./Auction
బ్రాంచి ఆఫీసు చిరునామా: ఇ.నం.1-8-525/బి, 2వ అంతస్తు, అరవింద్ అగర్వాల్ కాంప్లెక్స్, ఆర్‌టిసి × రోడ్, చిక్కడపల్లి, హైదరాబాద్.

అమ్మకంకు సంబంధించి రుణగ్రహీతకు సమాచార ప్రకటన (30 రోజుల ప్రకటన) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క 8(6).

టు:

రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/హామీదారుల వివరాలు: 1) పొపూరి వెంకట్ రావు, తండ్రి సుబ్బారావు అలియాస్ సుబ్బారావు, వయసు: 39 సం॥లు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, నివాసం: ఇ.నం: 5-1-16/5ఎ, శాంతినగర్ కాలనీ, సాయి గార్డెన్ ఫంక్షన్ హాలు ఎదురుగా, మల్లాపూర్, కెవి రంగారెడ్డి-500076, బిజినెస్ ఆఫ్: కనకదుర్గ టెంట్ హౌస్, ప్లాట్ నెం.70, మీర్‌పేట్, మల్లాపూర్, ఉప్పల్, మేడ్చల్-మల్కాజిగిరి-500076, 9133601777, 9701473352. **2) పొపూరి కరుణ అలియాస్ పొపూరి కరుణశ్రీ, భర్త: వెంకట్ రావు, తండ్రి: ఆనంద్ చెన్నతేన**, వయసు: 37 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం: ఇ.నం: 5-1-16/5ఎ, శాంతినగర్ కాలనీ, సాయి గార్డెన్ ఫంక్షన్ హాలు ఎదురుగా, మల్లాపూర్, కెవి రంగారెడ్డి-500076, 8008522919. **3) చెన్నబతేన విజయ కుమారి అలియాస్ కార్య విజయ కుమారి, భర్త: సిహెచ్. ఆనంద్, తండ్రి: రత్నం కార్య**, వయసు: 56 సం॥లు, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగి, నివాసం: ఇ.నం: 5-1-16/5ఎ, శాంతినగర్ కాలనీ, సాయి గార్డెన్ ఫంక్షన్ హాలు ఎదురుగా, మల్లాపూర్, కెవి రంగారెడ్డి-500076, ఆఫీస్ ఆఫ్: భారత ప్రభుత్వం-బిఎస్ఎన్ఎల్ ఆఫీసు, టెలికం టెక్నీషియన్ సర్వీస్, లో అసిస్టెంట్ టెలికం టెక్నీషియన్‌గా పనిచేస్తున్నారు, కోఠి, హైదరాబాద్-500001, 9441291116. **4) వీరేశ్ బిచాలి, తండ్రి కృష్ణ**, వయసు: 38 సం॥లు, వృత్తిం సెల్ఫ్ ఎంప్లాయి, నివాసం: ఇ.నం. 119/11/460/బి, లేదా 3-4-119/11/460/బి, జనప్రియ టౌన్‌షిప్, మల్లాపూర్, రంగారెడ్డి-500076, బిజినెస్ ఆఫ్: యజమాని- భవాని ఎంటర్‌ప్రైజెస్, అదే నివాస చిరునామా, 6301256946.

విషయం: ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు గల బకాయిల రియలైజేషన్ కొరకుఏ **సిహెచ్‌కెడిపిటిఎఫ్2110300003** ఖాతాలో **పొపూరి కరుణ శ్రీ (రుణగ్రహీత/ హామీదారు)**కు చెందిన ఆస్తి అమ్మకం. **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, చిక్కడపల్లి-బ్రాంచి**, ది సెక్యూర్డ్ క్రెడిటర్, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద తేది: **20.11.2025** నాటి డిమాండ్ నోటీసు జారీకారణంగా, దానిలో సూచించిన కాలవ్యవధిలోగా **రూ. 31,41,112/- (రూపాయలు ముప్పై ఒక లక్షల నలభై ఒక వేల నూటా పన్నెండు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. నిర్ణీత సమయంలోగా సదరు నోటీసుకు మీరు స్పందించక చెల్లించుటలో విఫలం చెందియున్నందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద స్థిరాస్తిని అధీకృత అధికారి **13.03.2026 న లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకున్నారు.**

కావున, ఒకవేళ మీరు అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌చే వెచ్చించిన వ్యయాలు, తగిన వడ్డీ, ఖర్చులు, చార్జీలుతోపాటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు బాకీయున్న మొత్తాలను చెల్లించినట్లైతే, ఆస్తి అమ్మకం కొరకు ఏదేని తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టం యొక్క సెక్షన్ 13(8)లో చూపిన మీరు మీ ఆస్తిని విడిపించుకోవచ్చును.

ఆస్తి యొక్క షెడ్యూలు: కీసర సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు ఫైల్ పై డాక్యుమెంట్ నం. **15596/2021** గా రిజిస్టరైన తేది **01.11.2021** నాటి తాకట్టు డీడ్, **పొపూరి కరుణ శ్రీ** పేరున తాకట్టుపెట్టబడినది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, కీసర మండలం, నాగారం గ్రామం& మున్సిపాలిటీ వద్దగల 145చ.గ.లు లేదా 121.22చ.మీ.ల విస్తీర్ణంతో సర్వే నం.314 లో ప్లాట్ నం.30 మొత్తం. మరియు సరిహద్దులు: తూర్పు వైపు: ప్లాట్ నం.31; పడమర వైపు: భవిష్యత్తు విస్తరణ, ఉత్తరం వైపు: ప్లాట్ నం.34; దక్షిణం వైపు: మోడ్ ప్రకారం: 20'-0" వెడల్పు రోడ్డు, వాస్తవం: 25' వెడల్పు రోడ్డు.

గమనిక: ఇది తెలియజేయబడుచున్నది ఏమనగా, "ఎన్‌సిఎల్‌టి, చెన్నై ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" అనునది, "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనమైనది. అదే విధంగా పేరు మార్పుదలకు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 30.11.2022 ఆధారంగా 30.11.2022 నుండి వర్తిస్తూ "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా మార్పుచెందింది.

తేది: 18.11.2026, ప్రదేశం: మేడ్చల్-మల్కాజిగిరి
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.